# చేతికి ఓటేసి కష్టాలు తెచ్చుకోవద్దు




పార్టీలో చేరిన నాయకులకు గులాబీ కండువా కప్పుతున్న దాసరి మనోహర్‌రెడ్డి



బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో దాసరి మనోహర్‌రెడ్డి

- అభివృద్ధి చేసే బీఆర్ఎస్‌ను ఆదరించాలి
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- గులాబీ పార్టీలో పలువురి చేరిక
- కండువాలు కప్పి సాదర ఆహ్వానం

పెద్దపల్లి/కాల్వశ్రీరాంపూర్ నవంబర్ 6: 'చేతి గుర్తుకు ఓటేసి కష్టాలు తెచ్చుకోవద్దు..హస్తం పార్టీ నాయకుల మాయమాటలు నమ్మితే నట్టేట ముంచుతారు..'అంటూ పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి హెచ్చరించారు. అన్ని వర్గాల మేలు కోసం పరితపిస్తున్న బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు. పెద్దపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో ఓదెల మండలంలోని అబ్బిడిపల్లి, నాంసానిపల్లి. హరిపురం గ్రామాలకు చెందిన కుల సంఘాల నాయకులు,. కాల్వశ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామాలకు చెందిన యువకులు సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి దాసరి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ బీఆర్ఎస్ శ్రేణులు సమన్వయంతో పనిచేసి పెద్దపల్లి గడ్డపై గులాబీ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. తన కోసం 24 రోజులు కష్టపడితే మీ కోసం ఐదేండ్లు పనిచేస్తానని ప్రకటించారు. చేరిన వారిలో రజక సంఘం అధ్యక్షుడు మెడి చెలిమల చంద్రయ్య, సభ్యులు సాతల శ్రీను, సాతల విష్ణు, ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు పెండం రాములు, డైరెక్టర్ మంద కృష్ణ మూర్తి, గొడుగు ఐలయ్య, బుడిగే కొమురయ్య, హరిపురం గ్రామానికి చెందిన నేతలు గ్యారబోయిన మహేష్, గాజుల రమేశ్, గుండేటి రాజ కొమురయ్య, గుండేటి సారయ్య, హమాలీ సంఘం అధ్యక్షుడు తొట్ల రంగులు, మకోటి సదయ్య, గంధం మల్లయ్య, బండి తిరుపతి, గంట శ్రీను, ఈద రవి, మకోటి ఓదెలు, గుండేటి రాజు, పంది లక్ష్మయ్య, గాజుల శీను, మాటూరు లక్ష్మణ్, ఈద ఓదెలు, జంగం మల్లయ్య, గాజుల సది, గోగు శ్రీను, గుండేటి సదయ్య, గుండేటి లక్ష్మయ్య, గుండేటి ముత్యాలు, గాజుల రాజెల్లు, గుండేటి రాజయ్య, మారబోయిన మల్లయ్య, యువ నాయకులు, మద్దెల మహేందర్, జంగం ప్రదీప్, జంగం సతీశ్, కాసారపు వెంకటేశ్, బండారి సాయి కృష్ణ, బండారి మధు, ఈద హరీశ్, తుమ్మల అభిలాష్, బుడిగే గుణవంతు, గాజుల వంశీ, కంది శశిధర్, పుర్లగోళ్ల శ్రీనివాస్ ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కునారపు రేణుకాదేవి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, నేతలు పచ్చిమట్ల శ్రీనివాస్, కనికిరెడ్డి సతీశ్, చింతం మొగిళి, తీగల సదానందం, సర్పంచ్ గుండేటి మధుయాదవ్, మాజీ సర్పంచ్ కర్ర మహేందర్ రెడ్డి, ముప్పు రాకేశ్, వార్డు సభ్యులు మారబోయిన సాయిలు, ఈదల క్ష్మయ్య, తుమ్మల చంద్రయ్య, యూత్ అధ్యక్షుడు కంది మల్లేశ్, కాసారపు మహేశ్, అరవింద్, బొంకూరి రాజు, మహేందర్, అనిల్, ప్రవీణ్, నాగులు, వెన్నంపల్లికి చెందిన బండి రమేశ్, గోస్కుల రాజు , బియ్యాల ప్రశాంత్, జునుమాల రాజ్‌కుమార్, అనిల్, కర్రె కుమార్, అక్కల సాగర్, పనాస సుమంత్, సందవేన అనిల్, రంగు ప్రదీప్, ములుకుంట్ల హరీశ్, దొమ్మటి నాగరాజు, ముష్కె ప్రశాంత్, అల్లం కుమార్, గాడిచర్ల వెంకటేశ్, సందీప్ ఉన్నారు. ఇందులో సర్పంచ్ కాసం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



ఉద్యమకారుల సమావేశంలో మాట్లాడుతున్న సర్దార్ రవీందర్‌సింగ్

## ఉద్యమ వీరులకు అండగా ఉంటాం

- కారు గుర్తుకు ఓటేసి దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలి
- పెద్దపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి సర్దార్ రవీందర్‌సింగ్

సుల్తానాబాద్, నవంబర్ 6: తెలంగాణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమవీరులకు అండగా ఉంటామని పెద్దపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి సర్దార్ రవీందర్‌సింగ్ స్పష్టం చేశారు. వారికి సర్కారు సముచిత ప్రా ధాన్యం ఇస్తుందని చెప్పారు. సోమవారం సుల్తానాబాద్ పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మలి తెలంగాణ ఉద్యమకారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రవీందర్‌సింగ్ మాట్లాడుతూ నాడు పోలీసు లాఠీలు, తుటాలకు ఎదురొడ్డి నిలిచిన చరిత్ర మనదని చెప్పారు. సీఎం కేసీఆర్ సైతం అధికారం చేపట్టిన వెంటనే వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, వివిధ స్థాయిల్లో ప్రజాప్రతినిధులుగా అవకాశం కల్పించారని గుర్తుచేశారు. భవిష్యత్‌లోనూ పదవులివ్వడంలో పెద్దపీట వేస్తారని చెప్పారు. ఉద్యమకారులు గులాబీ పార్టీ గెలుపుకోసం కష్టపడాలని, నవంబర్ 30న జరిగే పోలింగ్‌లో కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. పెద్దపల్లి ఎమ్మెల్యేగా దాసరిని మరోసారి గెలిపించి అసెంబ్లీకి పంపించాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతారమేశ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పారుపల్లి గుణపతి, మాజీ ఎంపీటీసీ సూరశ్యాం, ఉద్యమకారులు తిప్పారపు ద యాకర్, దొడ్ల తిరుపతి, డాక్టర్ కలీం, పెగడ ప రుశరాములు, అనుమాల బాపురావు, బైరగోని ప్రభాకర్, గట్టు శ్రీనివాస్, రాజయ్య, బండి సంపత్, గెల్లు ముత్యాలు, గెల్లు శ్రీనివాస్, గజబీంకార్ రవి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లోకి బీజేపీ మహిళలు

- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి సమక్షంలో చేరిక



పార్టీలో చేరిన మహిళలతో రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్

గోదావరిఖని, నవంబర్ 6: పట్టణంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో 9వ డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకురాలు ఆడబత్తుల సుజాతతో పాటు మహిళలు కొమురమ్మ, పద్మ, మల్లమ్మ, స్వప్న, సరోజ, జ్యోతి, సుజాత, సౌజన్య, రమ, విజయ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎలో చేరారు. వీరికి రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అలాగే రామగుడంలోని లక్ష్మీనగర్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మూల విజయారెడ్డి పట్టణ కమిటీ పరిధిలోని మహిళా కమిటీ సమావేశం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహాలక్ష్మీ, నూతి తిరుపతి, అభిషేక్, మురళీధర్‌రావు తదితరులు ఉన్నారు.

## ఓటు నిజాయితీగా వినియోగించుకోవాలి




మాట్లాడుతున్న కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి

కమాన్‌చౌరస్తా/కలెక్టరేట్, నవంబర్ 6: ఓటు హక్కు నిజాయితీగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో సోమవారం ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వీప్ ఓటు అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రేపటి భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని అందుకు అనువైన వారిని ఓటు ద్వారా ఎన్నుకోవాలన్నారు. వాహనాన్ని నడపాలంటే అందుకు డ్రైవింగ్ లైసెన్స్ ఎంత ముఖ్యమో, ప్రభుత్వాలను ఏర్పాటు చేయాలంటే ఓటు కూడా అంతే ముఖ్యమని, అందుకు 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు హక్కు విధిగా పొందాల్సి ఉంటుందన్నారు. మెరుగైన సమాజం కోసం అవసరమైన ప్రభుత్వాన్ని ఓటు ద్వారానే ఎంచుకోగలమని, అటువంటి ఓటు హక్కును స్వతంత్ర్యంగా వాడుకోవడం మాత్రమే కాకుండా, మన కుటుంబ సభ్యులు, ఇరుగుపొరుగు వారు కూడా సద్వినియోగం చేసుకునేలా చేసి వంద శాతం ఓటింగ్ సాధించాలన్నారు. ఓటు వినియోగించుకోలేనప్పుడు, ప్రశ్నించి ఎదురించే అధికారాన్ని కూడా కోల్పోతామనే భావన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ రవీందర్, స్వీప్ నోడల్ ఆఫీసర్ రమణా చారి, అసిస్టెంట్ స్వీప్ నోడల్ ఆఫీసర్ రవీందర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లావణ్య, డాక్టర్ అరుణ, స్వీప్ సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఆదాయ పన్ను ఆవశ్యకతను తెలుసుకోవాలి

కరీంనగర్ రూరల్, నవంబర్ 6: విద్యార్థులు, యువత ఆదాయపు పన్ను ఫైలింగ్, ఆవశ్యకతను క్షుణ్ణంగా తెలుసుకోవాలని ఓయూ వాణిజ్య విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సంధ్యారాణి సూచించారు. నగునూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీహరి ఆధ్వర్యంలో సోమవారం ఆదాయ పన్ను రిటర్న్‌లు, ఫైలింగ్‌పై వర్క్‌షాపు నిర్వహించగా, ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డిప్యూటీ డైరెక్టర్ జీ సమత, సమావేశకర్త సుహాసిని, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ ఉమాదేవి ఉన్నారు.

## సంపూర్ణ వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ తరగతులు

కమాన్‌చౌరస్తా, నవంబర్ 6: జిల్లా కేంద్రంలోని ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ఇంపాక్ట్ ఆధ్వర్యంలో నిష్ణాతులైన వ్యక్తిత్వ వికాస నిపుణులతో సంపూర్ణ వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుతాడి తిరుపతి ఇన్‌చార్జిగా వ్యవహించగా, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న యువతీయువకులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంపాక్ట్ నేషనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అప్పన్నగారి వెంకట్రావ్ మాట్లాడుతూ, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే యువత తమకున్న సమయాన్ని ఎలా వినియోగించుకోవాలో వివరించారు. ఇంపాక్ట్ డైరెక్టర్ ప్రోగ్రాం ఇన్‌చార్జి కుతాడి తిరుపతి మాట్లాడుతూ, యువత భావోద్వేగాలకు గురి కాకుండా, ఏ పరిస్థితి ఉన్నా సరే పాజిటివ్‌గా మార్చుకొని తమకు అనుకూలంగా మార్చుకునే నిర్ణయాలు ఎలా తీసుకోవాలో వివరించారు. ట్రైనర్లు బోండ్ల రాజేందర్, సాయిబాబు, వెంకటేశ్వర్లు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు

కార్పొరేషన్, నవంబర్ 6: కరీంనగర్ రూరల్ మండలం నల్లగుంటపల్లి ఉప సర్పంచ్ వడ్లూరు అంజయ్య కరీంనగర్‌లోని నివాసంలో సోమవారం సాయంత్రం మంత్రి గంగుల కమలాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు గంగుల గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. 29వ డివిజన్‌కు చెందిన పలువురు బీజేపీ నేతలు గులాబీ కండువా కప్పుకొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓటు అభ్యర్థించాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ లో చేరిన వారిలో 29వ డివిజన్ నుంచి మహేశ్, మురళీమనోహర్, సత్యనారాయణ, ప్రకాశ్, సందీప్, విజయ్, అబిజిత్, రాహుల్, శ్రీనివాస్ ఉన్నారు. ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య ఉన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన బొమ్మారెడ్డిపల్లి ఉప సర్పంచ్



తిరుపతికి గులాబీ కండువా కప్పుతున్న కొప్పుల ఈశ్వర్

ధర్మారం,నవంబర్ 6: మండలంలోని బొమ్మారెడ్డిపలి ఉప సర్పంచ్ బత్తిని తిరుపతి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఎండపల్లి మండలం అంబారిపేటలో నిర్వహించిన ప్రజాశీర్వాద యాత్రలో మంత్రి అతడికి గులాబీ కండువా కప్పి పార్టిలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, బొమ్మారెడ్డిపల్లి ఎంపీటీసీ గాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి,ఆర్‌బీఎస్ జల్లా సభ్యుడు ఎగ్గెల స్వామి, ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షులు పూస్కూరు జితేందర్‌రావు, వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి, కటికెనపల్లి, నంది మేడారం ఎంపీటీసీలు సూరమల్ల శ్రీనివాస్, మిట్ట తిరుపతి, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ రఫి, ధర్మారం మండల బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, ఉపాధ్యాక్షుడు నాడెం శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు సంకరి నర్సిం గం, మాజీ అధ్యక్షుడు గడ్డం మహిపాల్ రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కోమటిరెడ్డి మల్లారెడ్డి,ధర్మారం మాజీ ఉప సర్పంచ్ ఒడ్నాల శంకరయ్య, నాయులు ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణు, నాగం కుమార్ పాల్గొన్నారు.